

రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన
జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ

భీమవరం నవంబర్ 16 ప్రభాతవార్త సోమవారం అచంట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను, ప్రక్రియను పరిశీలించి ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రబీ సీజన్‌కు జిల్లాలో వరి పంట సాగుకు
నూరుశాతం నీటి సరఫరా

- శివారు ప్రాంతాల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు
- రబీ సాగుకు రైతులు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి -- నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి.
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో, నవంబర్ 16 ప్రభాతవార్త

పశ్చిమ గోదావరి జిల్లాలో రబీ 2026-27 సీజన్‌కు సంబంధించి నీటి లభ్యతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వశిష్ఠ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. రబీ సాగు ప్రణాళిక, నీటి లభ్యత, కాలువల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తుఫాను నష్టాల పునరుద్ధరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ ఈ గోపాల్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో జిల్లాలో రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. చివరి ఆయకట్టు భూములకు సైతం సక్రమంగా సాగునీరు అందేలా వారాబందీ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. రబీ సీజన్‌లో అందుబాటులో ఉన్న నీటిని ప్రతి ఎకరానికి సమర్థవంతంగా అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు కూడా నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలని కోరారు. తీర ప్రాంతాల్లో ఉప్పునీటి చొరబాటును అరికట్టేందుకు క్రాస్ బండ్ల ఏర్పాటు. రబీ సాగుకు డిసెంబర్ 1 నుంచి నీటి సరఫరా ప్రణాళిక: రబీ పంట కాలం 2026 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2027 మార్చి 31వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి విత్తనాలు వేయడం, నార్లు నాటే ప్రక్రియను పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించా లన్నారు. జనవరి 2027 చివరి వారం నుంచి వారాబందీ విధానాన్ని అమలు చేయటం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఎండ తీవ్రత పెరిగి నీటి అవసరం అధికమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులు ముందస్తుగా సాగు పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నవంబర్ మాసంలోనే అనుకూలమైన ప్రాంతాల్లో ముందస్తు విత్తనాలు, నాట్లు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో 2,28,000 ఎకరాల వరి ఆయకట్టు భూములు వున్నాయని, 2026-27 రబీ సీజన్‌లో వరి సాగుకు నూరుశాతం నీటిని సరఫరా చేయటం జరుగుతుందన్నారు. వీటితోపాటు ఉద్యానవన పంటలకు కూడా సాగునీరు అందిస్తామని తెలిపారు.

చివరి ఆయకట్టు భూములకు నీరందించేందుకు ప్రత్యేక చర్యలు:

సాగునీటి సరఫరాలో చివరి ఆయకట్టు భూములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారాబందీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. కాలువల వారీగా నీటి సరఫరా షెడ్యూల్‌ను రూపొందించి, ప్రతి ప్రాంతానికి నిర్దిత సమయంలో నీరు అందేలా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. తీర ప్రాంతాల్లో సముద్రపు ఉప్పునీరు కాలువలు, డ్రైనేజీల్లోకి చొరబడకుండా అవసరమైన ప్రాంతాల్లో క్రాస్ బండ్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా కాలువలు, డ్రైనేజీల్లో పూడిక, గుర్రపుడెక్క, కలుపు మొక్కలను తొలగించే పనులను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో నీటిపారుదల వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులు, ఆధునీకరణ పనుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు.

ఎర్రకాలువ ఆధునీకరణ పనులపై సమీక్ష:

ఎర్రకాలువ ఆధునీకరణ పనులను ఐదు రీచ్‌లుగా విభజించి చేపట్టినట్లు సమావేశంలో వివరించారు.

డ్రైనేజీ వ్యవస్థ పటిష్టతకు చర్యలు.

జిల్లాలో వ్యవసాయ భూములకు ముంపు సమస్యలు తలెత్తకుండా, వర్షపు నీరు, వరద నీరు సక్రమంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. జిల్లాలో 21 మేజర్ డ్రైనేజీలు, 59 మీడియం డ్రైనేజీలు, 579 మైనర్ డ్రైనేజీలు ఉన్నట్లు అధికారులు వివరించారు. వీటిలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే కలుపు మొక్కలు, గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపడుతున్నట్లు తెలిపారు.

నీటి వృథాను అరికట్టే సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

రబీ సాగు కాలంలో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. సాగునీటి సరఫరాలో చివరి ఆయకట్టు వరకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ, కాలువలు, డ్రైనేజీల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. రైతులకు ముందస్తుగా సాగు ప్రణాళికపై అవగాహన కల్పించి, పంటల ఎంపిక నుంచి నీటి సరఫరా వరకు సమన్వయంతో వ్యవహరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, ఇరిగేషన్ శాఖ ఇఇ యు. రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సునీత, డ్రైనేజీ ఇఇ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల డీఈలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చింతంపల్లి ఫారెస్ట్‌లోకి
పెద్దపులి ప్రవేశం



ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో, నవంబర్ 16 ప్రభాతవార్త

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతంపల్లి అటవీ ప్రాంతంలోకి పెద్దపులి ప్రవేశించినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జీలుగుమిల్లి అటవీ ప్రాంతం నుంచి మండలపల్లి మీదుగా చింతంపల్లి ఫారెస్ట్‌లోకి పులి ప్రవేశించినట్లు అటవీ అధికారులు గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో చింతంపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. గ్రామస్తులు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకూడదని, ముఖ్యంగా రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. పశువుల కాపరులు తమ పశువులను అడవి లోపలికి తీసుకెళ్లవద్దని హెచ్చరించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

'కూటమి'లో వార్డుల పంపకాల్లో 'తేడా'
బిజెపికి అన్యాయం : మంత్రి శ్రీనివాసవర్మ



భీమవరం, నవంబర్ 16 : ప్రభాతవార్త భీమవరం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కూటమి భాగస్వామ్య పార్టీలకు వార్డుల కేటాయింపులో బిజెపికి అన్యాయం జరిగిందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన భీమవరంలో విలేకరు లతో మాట్లాడుతూ 52 వార్డుల్లోనూ బిజెపికి అన్యాయం జరిగిందన్నారు.కనీస సమాచారం లేకుండా టిడిపి, జనసేన సొంతంగా వాళ్ళు లిస్ట్ ప్రకటించడం బీజేపీని అవమానించటమే అన్నారు.భీమవరం కూటమి నాయకుల వైఖరి పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు బీజేపీ కి తగిన గౌరవం ఇవ్వకపోతే సహించలేమన్నారు. అవసరమైతే భీమవరం మున్సిపల్ ఎన్నికల్లో ఫ్రెండ్లీ పోటీకి సిద్ధమన్నారు. ఐదు వార్డులు బీజేపీ కి అని చెప్పి, ఆ వార్డులు ఏవో వారే నిర్ణయించేయడం కరెక్ట్ కాదని, తమ ఇంటి పక్కన 5 వార్డులు తమకెందుకు ? బీజేపీ క్యాడర్ ఎక్కడున్నారో అక్కడ సీట్లి వ్వాల్సిఉందన్నారు. బిజెపి సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ తనయుడికి కూడా సీటివ్వలేదన్నారు.బీజేపీ కి శక్తి ఉంది, తామూ అన్ని స్థానాల్లో సొంతంగా పోటీ చేసే సత్తా ఉందని గుర్తెరగాలన్నారు. పొత్తులో ఇచ్చే ఇచ్చే స్థానాలు కంటే ఎక్కువే గెలిచి సత్తా కూడాతమకుందని 1981 నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో బిజెపికి మున్సిపాలిటీలో ప్రాతిని ధ్యం ఉందన్నది అందరికీ తెలిసిందే నని మంత్రి వర్మ వ్యాఖ్యానించారు. పాకా సమర్థన : మంత్రి శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యలను బిజెపి సీనియర్ నేత రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ సమర్థించారు. వార్డుల పంపకాల్లో కూటమి భాగస్వామ్య పక్షాలు తేడా చూపించడం సమర్థనీయం కాదని, పోటీ చేసేందుకు, గెలిచేందుకు, బిజెపికి అన్ని విధాల అవకాశం ఉందన్నది సత్య దూరం కాదన్నారు. బిజెపికి జరిగిన అన్యాయం పట్ల మంత్రి వర్మ, ఎంపీపాకా వ్యాఖ్యలు పార్టీ ఐక్యతను, సమర్థతను తెలియజేస్తుంది. ఇటీవల వారిద్దరి మధ్య నెలకొన్న చిన్నపాటి మనస్పర్థలు ఈ సంఘటనతో సమసిపోయినట్లు, పార్టీకి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమన్న హెచ్చరికలను ఇతరులకు బహిర్గత పరిచినట్లు అవగతమవుతుంది.

జనగణన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని
ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ అందించాలి



భీమవరం, నవంబర్ 16 : ప్రభాతవార్త జనగణన--2027 రెండో విడతకు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నవంబరు 16 నుంచి 18వ తేదీ వరకు, అలాగే నవంబరు 19 నుంచి 21వ తేదీ వరకు రెండు బ్యాచ్‌లుగా నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ తెలిపారు. సోమవారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన జనగణన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన వివిధాలపై ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించేందుకు కేంద్రం నుంచి జనగణన జాయింట్ డైరెక్టర్లు జగన్నాథ్ మాజీ, మోహిత్ పాల్గొన్నారని తెలిపారు. శిక్షణలో భాగంగా జనగణన ప్రక్రియ, సమాచార సేకరణ విధానం, పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన ఫీల్డ్ ట్రైనర్లు తమకు కేటాయించిన మండలాలు, మున్సిపాలిటీలకు వెళ్లి అక్కడ పనిచేసే ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ అందించాలని ఆదేశించారు. జనగణనలో ప్రతి ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం తదితర అంశాలను ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేసేలా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఫీల్డ్ ట్రైనర్లు ముందుగా శిక్షణలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి సందేహాలు లేకుండా వివరించాలని సూచించారు. మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే జనగణన వివరాలను ఖచ్చితంగా సేకరించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, డి వై ఎస్ ఓ టి. సోమరాజు, కో ఆర్డినేషన్ సెక్షన్, సూపరింటెండెంట్ హెచ్ ఎన్ సి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.,ఫీల్డ్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

మొదటి విడతలో జిల్లాలో 90 గ్రామ పంచాయతీలకు
ఎన్నికలు ప్రశాంత ఎన్నికలకు పటిష్ట చర్యలు
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



పెనుగొండ, నవంబరు 15, (ప్రభాతవార్త) పశ్చిమగోదావరి జిల్లాలో మొదటి విడతలో ఐదు మండలాల పరిధిలోని 90 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఆదివారం పెనుగొండ మండలంలోని పెనుగొండ, సిద్ధాంతం గ్రామ పంచాయతీలతో పాటు పెనుమంట్ర మండలంలోని ఆలమూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గ పరిధిలోని ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర మండలాలతో పాటు నరసాపురం నియోజకవర్గ పరిధిలోని నరసాపురం, మొగల్తూరు మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 1,006 వార్డులకు సంబంధించి 1,062 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ప్రతి నామినేషన్‌ను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు కె. కృష్ణయ్య, ఉంగరాల నాగేశ్వరరావు, తహసీల్దార్ జి. అనిత కుమారి, ఎంపీడీవో టి. సూర్యనారాయణమూర్తి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆక్వాన్' తుఫాన్ పట్ల అధికారులందరూ
అప్రమత్తంగా ఉండాలి



ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో, నవంబర్ 16 ప్రభాతవార్త

'ఆక్వాన్' తుఫాన్ పట్ల అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం 'ఆక్వాన్' తుఫాన్ సంసిద్ధతపై రెవిన్యూ, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 'ఆక్వాన్' తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, గాలులు వీస్తాయన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, వయోవృద్ధులు, పిల్లలు, దివ్యాంగులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. ముంపు గ్రామాలలోని ప్రజలను అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు , బోట్లు సిద్ధం చేయాలనీ, సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కల్వర్టులు, వాగులు కాజ్ వే లు దాటకుండా ప్రమాద హెచ్చరికలు, బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రజలను అప్రమత్తం చేసేందుకు సిబ్బందిని నియమించాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నదులు, చెరువులు, కాలువలలోనికి ప్రజలు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది అత్యవసరంగా సహాయక కార్యక్రమాలపై ముఖ్యంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలని, , వయోవృద్ధులు, పిల్లలు, దివ్యాంగులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిపాకలలో నివసించే వారిని అత్యవసరంగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. తుఫాన్ తీవ్రతపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రిజర్వాయర్లలో నీటి మట్టాలు, నీటి నిల్వ సామర్థ్యాలను పరిశీలించి, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపునకు గురయ్యే గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలోని వారిని వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా పంటలు నష్టపోకుండా పంట రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓలు లక్ష్మిప్రసన్న, రమణ, తహసీల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను
ఓటు ద్వారా ప్రశ్నించాలి
తణుకు మున్సిపల్
వైసీపీ చైర్మన్ అభ్యర్థి బలరామకృష్ణ

తణుకు, నవంబర్ 16(ప్రభాత వార్త):

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ఓటు ద్వారా ప్రశ్నించే అవకాశం మున్సిపల్ ఎన్నికలతో కలిగిందని తణుకు మున్సిపల్ వైసీపీ చైర్మన్ అభ్యర్థి యిండుగపల్లి బలరామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు సజ్జాపురంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తానన్నారు. ముఖ్యంగా యువత, మహిళలకు కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందనే విషయాన్ని ప్రజలకు తెలియజేసి ఓట్లు అభ్యర్థిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, నియోజకవర్గ పరిశీలకుడు కొట్టు నాగు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, నాయకులు జల్లూరి జగదీష్, వి.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

భీమవరం మునిసిపాలిటీకి 194 నామినేషన్లు

భీమవరం,నవంబర్ 16 : ప్రభాతవార్త భీమవరం పురపాలక సంఘం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 కు సంబంధించి భీమవరం పురపాలక సంఘ పరిధిలో గత మూడు రోజులుగా మొత్తం 194 నామినేషన్లు దాఖలయ్యాయి. తొలి రోజు 14 వతేదిన -7 నామినేషన్లు, రెండో రోజు15వ తేదీ న - 40 నామినేషన్లు, మూడో రోజు 16వ తేదీన-147 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలి పారు.పార్టీల వారీగా మొత్తం నామినేషన్ల వివరాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.వైఎస్సార్సీపీ 54,స్వతంత్ర అభ్యర్థులు 52,టీడీపీ 41,జనసేన 34,బీజేపీ 6,కాంగ్రెస్ 4,బీఎస్పీ 1,సీపీఐ 1,సీపీఎం 1 చొప్పున మొత్తం 194 దాఖలయ్యాయి

పేదలకు దుప్పట్లు పంపిణీ



చాట్రాయి, నవంబర్ 16, ప్రభాతవార్త మండల కేంద్రమైన చాట్రాయిలో ద్రోణంరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని జనార్ధనవరం, ఆరుగొలను పేట, చాట్రాయి గ్రామాలలోని 25 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ డి రాఘవరావు మాట్లాడుతూ ఇళ్లల్లో జరిగే పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలు సందర్భంగా పేదలకు సహాయ పడాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. తన భార్య సూర్య ప్రభ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినప్పటికీ పేదలకు అన్నదానం, ఆర్థిక సహాయం, వస్త్ర దానం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనార్ధనవరం ఎంపీటీసీ అంబోజు సీతయ్య, ట్రస్టు చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, సవరం రామారావు, పసుపులేటి మహేష్, గొడవర్తి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రచనలు పట్ల ఆసక్తి కనబర్చాలి



భీమవరం నవంబర్ 16 ప్రభాతవార్త సాహిత్య విలువలతో కూడిన రచనలు చదువురుల హితంగా ఉంటాయని, సాహిత్య రచనలు ఒక వరమని సాహితీవేత్త రచయిత డా ఎంవి గంగాధరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సోమవారం 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కేజీఆర్ఎల్ కళాశాలలో సాహితీ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. రచయిత గంగాధరరావు మాట్లాడుతూ ఆనాటి మహాకవుల కలలు నుంచి జాలువారిన రచనలు సాహిత్య విలువలు గలవని, భారతదేశం సంస్కృతి సంప్రదాయాలతోపాటు సాహిత్య పరంగా కూడా పేరన్నికగన్నాదన్నారు. విద్యార్థులు రచనలు పట్ల ఆసక్తి కనబర్చాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఐ రామచంద్ర మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను అనుసరించాలని, గ్రంథాలయాల విలువలను తీసుకోవాలని, మేధావులంతా గ్రంథాలను అనుసరించే ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించారన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన సంపదలని, సాహిత్య విలువలను తెలుసుకోవాలని అన్నారు. అనంతరం 63 మంది విద్యార్థులకు సాహిత్య రంగంపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

విజ్ఞానం పెరగాలంటే పుస్తక పఠనం చాలా అవసరం

-జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



భీమవరం నవంబర్ 16 ప్రభాతవార్త డాక్టర్ బి వి రాజు59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం భీమవరం వన్‌టౌన్‌లోని డా. బి.వి. రాజు పార్కు సమీపంలో ఉన్న ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 'గ్రంథాలయ వైతాళికులకు జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ఘనంగా నివాళి అర్పించారు. డిజిటల్ యుగంలో గ్రంథాలయాల ఆధునీకరణ, యువతలో పఠనాసక్తి పెంపు' అనే అంశాలపై నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ రంగ వైతాళికులు డా. ఎస్.ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ సంవత్సరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నేర్చుకోవడానికి చదవండి నాయకత్వం వహించడానికి నేర్చుకోండి అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. మనకు విజ్ఞానం పెరగాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని, పుస్తకాల ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని సంపాదించవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్నతనం నుంచే మహనీయుల జీవిత చరిత్రలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాను 5, 6వ తరగతులలో ఉన్నప్పుడు భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం రచించిన 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకాన్ని చదివానని, ఆ పుస్తకం ద్వారా లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలి అనే విషయాలను తెలుసుకోవచ్చని ఆమె వివరించారు. విద్యార్థులు తమ పాఠశాలల్లోని గ్రంథాలయాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా లైబ్రరీ అసోసియేషన్ ద్వారా గ్రామగ్రామాన గ్రంథాలయాల స్థాపనకు విజయవాడ కేంద్రంగా ఆనాటి గ్రంథాలయ ప్రముఖులు చేసిన కృషి ఎంతో గొప్పదని గుర్తుచేశారు. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి, పఠన అలవాటును పెంపొందించుకోవాలని, తద్వారా అపారమైన విజ్ఞాన సంపదను ఆర్జించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త చెరుకువాడ వెంకటరామయ్య, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి (డి .ఇ .ఓ .) ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ, పుస్తక పఠనం ప్రాముఖ్యత, గ్రంథాలయాల విలువలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సంయుక్త కార్యదర్శి అల్లు శ్రీనివాస్, కమిటీ సభ్యులు గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, మహమ్మద్ సరోజిని, రామ నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, సిబ్బంది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న పోలవరం సర్పంచ్ అభ్యర్థి



ప్రభాతవార్త చాట్రాయి గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. చాట్రాయి మండలంలో మూడో విడతలు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుండగా ఇప్పటి నుండే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు యర్రా లక్ష్మి తన మద్దతుదారులతో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. మండలంలో విస్తృత ప్రచారంలో ఆమె ముందంజలోనే ఉందని చెప్పాలి. ఇప్పటికే గ్రామంలో దాదాపుగా 70 శాతం మంది ప్రజలను కలిసి తాను పోటీ చేస్తున్నానని గెలిపించాలని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి భర్త ఎర్ర హేమంత్ కుమార్ మాట్లాడుతూ పోలవరంలో విజయం సాధించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ప్రజలు కూడా సానుకూలంగా స్పందిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో అందరి సహకారంతో సర్పంచ్ బరిలోకి దిగామని విజయం సాధించిన తక్షణమే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడదామని చెప్పారు. డిసెంబర్ 2న ఎన్నికలు జరగనుండగా మండలంలో కొన్ని గ్రామాలలోని అత్యధికంగా సందడి కనబడుతోంది. మరి కొన్ని గ్రామాలలో అభ్యర్థుల వేట కొనసాగుతోంది. మండల కేంద్రమైన చాట్రాయిలో ఇంకా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే గ్రామంలో తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఆరుగొలను పేటలో తెదేపా తరుపున అర్జునరావు రంగంలోకి దిగే ముఖ్య నేతలను కలిసి తనకు సహకరించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా కాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు 10 గ్రామపంచాయతీలలో తెదేపా, వైసిపి మధ్య హోరాహోరీ పోరు జరిగే పరిస్థితి కనపడుతుంది. ఇటీవల నాలుగు ఎంపీటీసీ లను ప్రవేశ చేసుకున్న వైసిపి ఈసారి పంచాయతీలపై దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అదే అధికార తెలుగుదేశం పార్టీ తాము చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓట్లు వేయాలంటూ వేడుకుంటున్నారు.

శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



అత్తిలి, నవంబర్ 16 (ప్రభాతవార్త) కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. తెల్లవారుజాము మూడు గంటలకే శివాలయాలను సందర్శించి స్వామి వారికి ఏకవార రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. అత్తిలిలో ప్రసిద్ధి చెందిన ఉమా సిద్దేశ్వర స్వామి వారిని తెల్లవారుజామున 2:30 గంటల నుండి భక్తులు దర్శించుకున్నారు. భక్తుల దర్శనాల కోసం ఆలయ కమిటీ వారు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. విశేష అభిషేకాలతో పాటు అర్చకులకు స్వయంపాకాలను, వివిధ దానాలను సమర్పించారు. సాయంత్రం సంధ్యా దీపాలను వెలిగించారు.

అత్తిలి ఎంపీపీగా శీతాల ఎంపిక లాంఛనమే



అత్తిలి, నవంబర్ 15 (ప్రభాతవార్త) అత్తిలి మండల పరిష త్ అధ్యక్షురాలిగా అత్తిలి రెండవ ప్రాదేశిక నియోజకవర్గం ఎంపీటీసీగా ఎన్నికైన శీ తా ల వెంకటలక్ష్మి ఎంపిక లాంచనమే కానున్నదని భావిస్తున్నారు. అత్తిలి మండలం పరిషత్ అధ్యక్ష పదవి ఇతరులు మహిళలకు కేటాయించడం జరిగింది. దీనితో మంచిలి గ్రామానికి చెందిన శీతాల వెంకటలక్ష్మి అత్తిలి రెండో ప్రాదేశిక నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించింది. మంచిలి ఎంపీటీసీ స్థానం బీసీలకు కేటాయించడంతో ఆమె అత్తిలి నుండి పోటీ చేశారు. మండలంలోని మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలలో 19 ఎంపీటీసీ స్థానాలు కూటమి పార్టీల వారు గెలుపొందడంతో వెంకటలక్ష్మి ఎంపీపీగా ఎన్నిక కావడానికి మార్గం సుగమమయింది. వెంకటలక్ష్మి ఎంపికను పార్టీ వర్గాల వారు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గంటా నాగలక్ష్మి త్రిమూర్తులు



భీమవరం నవంబర్ 16 ప్రభాతవార్త భీమవరం 22వ వార్డు ప్రజలందరి మన్ననలతో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మీరంతా ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంటా నాగలక్ష్మి త్రిమూర్తులు అన్నారు. సోమవారం 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గంటా నాగలక్ష్మి నామినేషన్ వేశారు. ముందుగా ఓవర్ బ్రిడ్జి డౌన్ లోని త్రిలోకేశ్వరి స్వామి ఆలయం నుంచి పోలీస్ బొమ్మ సెంటర్, ప్రకాశం చౌక్, మెయిన్ రోడ్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు వస్తున్నానని, మీరంతా మనస్ఫూర్తిగా ఆశీర్వదించి దివించాలని అన్నారు. వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్డులోని సమస్యలను పరిస్కరించడమే లక్ష్యమని అన్నారు. రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తుందని, 22వ వార్డు ప్రజలంతా తమ కుంటుబాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. 22వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటామని, కౌన్సిలర్ అభ్యర్థి నాగలక్ష్మి ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

పరింపూడి 12వ వార్డు మెంబర్ అభ్యర్థిగా చిటికెన రమేష్ నామినేషన్



కొయ్యలగూడెం నవంబర్ 16 ప్రభాత వార్త పరింపూడి గ్రామపంచాయతీ 12వ వార్డు మెంబర్ స్థానానికి చిటికెన రమేష్ సోమవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి కె. రవికుమార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చొరవ చూపుతానని పేర్కొన్నారు. అలాగే అన్ని పార్టీల నాయకులతో స్నేహభావంతో మెలుగుతూ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తానని చెప్పారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో తొమ్మిదేళ్ల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ భీమవరంగా తీరిదిద్దుతా

-కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన డా మల్లేశ్వరి చుండూరి



భీమవరం నవంబర్ 16 ప్రభాతవార్త ప్రజల నమ్మకమే బలమని, భీమవరం అభివృద్ధే లక్ష్యమని కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డా మల్లేశ్వరి చుండూరి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డా మల్లేశ్వరి చుండూరి నామినేషన్ వేశారు. ముందుగా ఏఎస్ఆర్ నగర్ లోని వారి స్వగృహం నుంచి రాయలం రోడ్డు, జెపి రోడ్డు, బాంబే స్వీట్స్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్ సెంటర్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలతో పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. డా మల్లేశ్వరి మాట్లాడుతూ మీరందరూ డాక్టరమ్మ ప్రజా సేవ చేసేందుకు మరొక అడుగు ముందుకు వేసి వస్తున్నానని, మీరంతా ఆశీర్వదించాలని అన్నారు. భీమవరం పట్టణాన్ని ఆదర్శ భీమవరంగా తీరిదిద్దుతానని, అందరికీ అందుబాటులో ఉంటానని, కూటమి అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నానని అన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పరింపూడిలో 13వ వార్డు మెంబర్‌గా సీపీఐ నేత తాడిగడప ఆంజనేయరాజు నామినేషన్



కొయ్యలగూడెం నవంబర్ 16 ప్రభాత వార్త ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు స్పష్టం చేశారు. పరింపూడి పంచాయతీ పరిధిలోని 13వ వార్డు వార్డు మెంబర్ స్థానానికి ఆయన సోమవారం ఎన్నికల అధికారి కె. రవికుమార్‌కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంతో పాటు, మెరుగైన తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రద్దీ ప్రాంతాలు మరియు అంతర్గత వీధుల్లో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. అలాగే అర్హులైన పేద వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించడంతో పాటు, ఆ కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి రమణ రాజు, మండల సహాయక కార్యదర్శి లక్క లక్ష్మణరావు, నాయకులు సురవరపు గోపాల రాజు, కంటస్ఫూర్తి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కోపా ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోండి



చాట్రాయి, నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతిభావంతులైన పేద విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోపా(కాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) ట్రస్ట్ డైరెక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ డిసెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏలూరు జిల్లాలోని చాట్రాయి, నూజివీడు, ఎన్టీఆర్ జిల్లాలోని విస్సన్నపేట, మైలవరం, ఏ కొండూరు, తిరువూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాలలోని ఇంటర్ నుండి పీజీ చదువుతున్న పేద ప్రతిభావంతులైన కాపు విద్యార్థులు 80 నుండి 85 శాతం మంది, ఇతర వెనకబడిన తరగతుల వారికి 10 నుండి 15 శాతం ఉపకార వేతనాలు అందిస్తామని ఆయన చెప్పారు. గత 19 సంవత్సరాలుగా దాతల సహకారంతో కోపా ఈ స్కాలర్‌షిప్ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 3808 మంది విద్యార్థులకు గాను కోటి ఎనిమిది లక్షలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన వివరించారు. దరఖాస్తులను తుంగల నరేంద్రబాబు, డైరెక్టర్ కోపా ట్రస్ట్, జాలువాయి విల్లా, శ్రీనివాస్ నగర్ విస్సన్నపేట-521215 అందించాలని చెప్పారు. మరిన్ని వివరాల కోసం9866606304 సంప్రదించాలని ఆయన తెలియచేసారు.

పెనుమంట్ర మండలంలో రెండో రోజు భారీగా నామినేషన్లు

-సర్పంచ్ స్థానాలకు 66, వార్డు సభ్యులకు 294 నామినేషన్లు దాఖలు



పెనుమంట్ర, నవంబర్ 16, (ప్రభాతవార్త) మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. రెండో రోజు సోమవారం సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో తొలిరోజు సర్పంచ్ స్థానాలకు 14 నామినేషన్లు, రెండో రోజు 66 నామినేషన్లు కలిపి మొత్తం 80 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే వార్డు సభ్యుల స్థానాలకు తొలిరోజు 39, రెండో రోజు 294 నామినేషన్లు కలిపి మొత్తం 333 నామినేషన్లు నమోదయ్యాయి. రెండో రోజు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.

పాలకొల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కూటమి అభ్యర్థిగా అబోతుల ఉషారాణి నామినేషన్

-మంత్రి నిమ్మల నాయకత్వంలో కూటమి భారీ బైక్ ర్యాలీ.. - రెండున్నరేళ్లలో పాలకొల్లు నియోజకవర్గానికి రూ.1,275 కోట్ల నిధులు తీసుకొచ్చాం: మంత్రి నిమ్మల







పాలకొల్లు: ప్రభాతవార్త పాలకొల్లు మున్సిపల్ ఎన్నికల సమరంలో కూటమి ప్రచార జోరు మొదలైంది. మున్సిపల్ చైర్‌పర్సన్ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన అబోతుల ఉషారాణి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని పలు వార్డులకు కౌన్సిలర్లుగా కూటమి బలపరిచిన టిడిపి జనసేన బిజెపిలకు చెందిన కఅభ్యర్థులు సైతం తమ నామినేషన్లు దాఖలు చేశారు.భారీ మోటార్ సైకిల్ ర్యాలీ...భారీ బైక్ ర్యాలీతో సందడి నామినేషన్ల కార్యక్రమానికి ముందు మంత్రి నిమ్మల రామానాయుడు నాయకత్వంలో కూటమి శ్రేణులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించాయి. పూలపల్లి వై జంక్షన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో మంత్రి నిమ్మల స్వయంగా ద్విచక్ర వాహనం నడుపుతూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ర్యాలీ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పలు చోట్ల స్వయంగా వాహనాలను క్రమబద్ధీకరిస్తూ ట్రాఫిక్ క్లియర్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మెచ్చి ప్రజలు కూటమి అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా రాజీ పడకుండా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఎన్టీఆర్ భరోసా కింద వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు వారి కేటగిరీని బట్టి రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.13 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేల సాయం, మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు.మరోవైపు అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయడం, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం, గుంతలు లేని రహదారుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు.పాలకొల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఉన్నత విద్యావంతురాలైన అబోతుల ఉషారాణిని బరిలోకి దించామని, కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసంతో ఆమెతో పాటు కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.గత రెండున్నరేళ్లలోనే పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.1,275 కోట్ల నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని కోరారు.2029 విజయానికి స్థానిక ఎన్నికలే సంకేతం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు అందించిన విజయాన్ని రెండున్నరేళ్ల పాలనకు రిటర్న్ గిఫ్ట్‌గా భావిస్తున్నామని నిమ్మల అన్నారు. కూటమి సమర్థ నాయకత్వం, జవాబుదారీతనం, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ సాగిస్తున్న పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. 2029 ఎన్నికల ఫలితాలకు ప్రస్తుత స్థానిక ఎన్నికల విజయాలు సూచికగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి విజయపరంపర కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అరాచకాలను ప్రజలు మరచిపోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వాటిని అరికట్టిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి ఉషారాణి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టముక్కల గాంధీ భగవాన్ రాజు, జనసేన నాయకులు బోనం చినబాబు, తుల రామలింగేశ్వరరావు, బిజెపి నాయకులు కొండ ప్రసాద్, టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వై. ఎన్. లో ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు



నరసాపురం నవంబర్ 17 ప్రభాతవార్త స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. పి. వి. అప్పారావు సరస్వతీ మాతకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. తదనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తారు. ఈ 2026 సంవత్సరంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నాము.భారత గ్రంథాలయ ఉద్యమ పితామహుడుగా ప్రసిద్ధి చెందిన అయ్యంకి వెంకట రమణయ్య కృషితో ఈ వారోత్సవాల సంప్రదాయం ప్రారంభమైందని, స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజల్లో చైతన్యం నింపడానికి, అక్షరాస్యతను పెంచడానికి గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడ్డాయని,ొదీని ముఖ్య ఉద్దేశం సమాజంలో పఠనాసక్తిని పెంపొందించడం, పుస్తకాల విలువను నేటి తరానికి తెలియజేయడం మరియు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయడం ఈ వేడుకల ప్రధాన లక్ష్యమని, ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా పుస్తక ప్రదర్శనలు చేయడం, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, వేషధారణ, దేశభక్తి గీతాలపై పోటీలు నిర్వహించడం, సాహిత్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, మీరంతా గ్రంథాలయాలను వినియోగించుకుని పుస్తక పఠనం అలవర్చుకుంటే జీవితంలో మంచి ఉన్నత స్థితికి చేరగలరని, తలవంచి పుస్తకాన్ని చదివితే, నిన్ను తలెత్తుకునేలా చేస్తుందని' తెలియజేశారు. ఈ సందర్భంగా ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ, 'పుస్తకాలు చదవడం వల్ల మనకు ఎంత విజ్ఞానం వస్తుందని, కానీ నేటి సమాజంలో ఎక్కువగా ఏ.ఐ, చాట్ జి. పి. టి అంటూ అనేక విధాలుగా ఉన్నాయని, కానీ,అవి పూర్తి సమాచారాన్ని సరిగా అందజేయట్లేదు అని, ఇటీవల కాలంలో జరిగిన పరిశోధనలో తేలిందని, కాబట్టి మీరందరూ పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని' విన్నవించారు.హెచ్. ఆర్. డి. డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, 'తల్లిదండ్రులు, గురువులు చెప్పేది వినాలి, వాటిని పాటించాలి, పుస్తకాలు చదివి అందులోని విజ్ఞానాన్ని అర్థం చేసుకోవాలి, అప్పుడే మనం భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోగలమని, ఉద్యోగాలు గోల్డ్ కాలర్, వైట్ కాలర్, బ్లూ కాలర్, బ్లాక్ కాలర్ అనేవి నాలుగు రకాలని, వాటిలో మనం ఎప్పుడూ గోల్డ్ మరియు వైట్ కాలర్లపై దృష్టి పెట్టాలని, అప్పుడే మనం మంచి స్థితిలో ఉండి, మన తల్లిదండ్రులకు, చదివిన విద్యాలయానికి గురువులకు పేరు తీసుకొస్తారని, మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందని' తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు అమ్మిరాజు, వెంకటేష్, కే. ప్రసాద్, గ్రంథాలయ శాఖాధికారిణి జి. విజయలక్ష్మి, పీజీ లైబ్రేరియన్ నాగరాజు, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మి, బి.ఈడీ. లైబ్రేరియన్ వరలక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

శివాలయం నిర్మాణానికి భూమి పూజ



నరసాపురం నవంబర్ 17 ప్రభాతవార్త కేపీ పాలెం సౌత్‌లో నూతన శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పొత్తూరి రామరాజు. కేపీ పాలెం సౌత్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణ పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేగొండపల్లి సర్పంచ్ కూటమి అభ్యర్థిగా మడకం అరుణ

-మద్దతు తెలిపిన కూటమి నాయకులు



పోలవరం,కొయ్యలగూడెం, నవంబర్ 16 ప్రభాత వార్త పోలవరం మండలం చేగొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మడకం అరుణను కూటమి అభ్యర్థిగా బలపరిచారు.పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీను, ఏలూరు పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ అనురాధ, పోలవరం నియోజకవర్గ అబ్జర్వర్ కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు కారటం సాయి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగిసకొండ ఆదేశాల మేరకు మడకం అరుణ పేరును ఖరారు చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా చేగొండపల్లి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా పనిచేసి మడకం అరుణ విజయానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగి అభ్యర్థి గెలుపునకు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మద్ది ఆంజనేయస్వామికి లక్ష తమల పాకులతో అర్చన

-వైభవం గా కార్తీక మహోత్సవవేడుకలు-నేడు లక్ష్మవరం ఆర్య వైశ్య -సంఘ ఆధ్వర్యంలో అన్న సమారాధన



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త జంగారెడ్డిగూడెం రూరల్ మండలం గురవాయిగూడెం గ్రామంలోనిశ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో కార్తీక మాస మహోత్సవములలో భాగంగా సోమవారం ఉదయం లక్ష తమల పాకులతో లక్షార్చన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది.ఆలయ అర్చకులు, వేద పండితులు, ఋత్విక్కుల ఆధ్వర్యములో ఈ పూజ జరిగింది ఈ కార్యక్రమం స్వామి లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక గ్రామాల నుంచే కాక సమీపంలో ని మండలాల నుంచి మహిళా భక్తులు పాల్గొన్నారు.వార్షిక వేడుకలైనా స్వామి మహిమ లు తెలిసిన పెద్దలు ప్రముఖ నాయకులు దర్శనం కోసం వస్తున్నారని ఆలయసిబ్బంది తెలిపారు. ఆలయం చుట్టూ ప్రాంగణం లోను ఏర్పాటు చేసిన విద్యుత్దీపాలు అందరి నీ ఆకట్టు కున్నాయని పేర్కొన్నారు. ఈ మంగళవారం స్వామి సమక్షంలో జరగనున్న అన్నదానం లక్ష్మవరం గ్రామఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు మాజీ చైర్మన్ మహంకాళి రంగప్రసాద్ తెలి పారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి నట్టు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపాలి: సిఐ కాళీ చరణ్



కాళ్ళ నవంబర్ 16 (ప్రభాతవార్త) ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కళ్ళు సహకరించాలని ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ అన్నారు. మండలంలోని దొడ్డనపూడిలో ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికలు జరిగేటప్పుడు ఎటువంటి కొట్లాటలకు తావివ్వరాదన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎస్సై గణేష్ కుమార్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

-ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలి-కూటమి చైర్మన్ అభ్యర్థి బసవ నామినేషన్ దాఖలు-హాజరైన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు, నవంబర్ 16(ప్రభాత వార్త): రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తణుకు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బసవ రామకృష్ణతో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడు గుర్రాలుగా చేసుకుని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అధికార పార్టీకి ప్రజలు మద్దతు ఇస్తేనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు విజయాన్ని కానుకగా అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి నాయకత్వం, జవాబుదారీతనం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు లభిస్తోందన్నారు. రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అరాచకాలను ప్రజలు గుర్తుంచుకోవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వాటిని అరికట్టిందని ఆరిమిల్లి పేర్కొన్నారు. 2029 ఎన్నికల ఫలితాలకు ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలు సూచికగా నిలుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, వంటెద్దు రాజా, కలగర వెంకటకృష్ణ, పరిమి వెంకన్నబాబు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ పోరు హోరా హోరీ

-సర్పంచ్ కి 46,వార్డు సభ్యులు గా 304 మంది నామినేషన్లు



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త జంగారెడ్డిగూడెం రూరల్ పరిధిలో 20గ్రామపంచాయతీ లకు సంబంధించి ఆయా సచివాలయాల్లో సర్పంచ్, వార్డు మెంబెర్ ల నామినేషన్ లు సోమవారం ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. మంగళవారం తో మూడు రోజుల నామి నేషన్ ల గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎక్కడికక్కడ కూటమి మద్దతు దారులు వై సి పి సపోర్టర్లు పోటా పోటీ గా సోమవారం నామి నేషన్లు దాఖలు చేశారు. లక్కవరం, ఏ పోలవరం, దేవులపల్లి,వేగవరం తాడువాయి, శ్రీనివాసపురం తదితర సచివాలయాల్లో పెద్ద ఎత్తున నామి నేషన్ లు వేశారు. సంబందించిన పార్టీ ల నాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు. ఎక్కడికక్కడ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి నిబంధనలప్రకారం వంద మీటర్ల దూరం లోనేనాయకు లను కార్యకర్తలను అభిమానులను అపి పరిమితం గా క్యాండెట్ వెనుక సభ్యులను అనుమతి స్తున్నారు.లక్క వరం, వేగవరం నామినేషన్ల కార్యక్రమం లో జెడ్ పి టిసి గా గెలుపొందిన గొల్ల మండల సంకీర్తన, మండల అధ్యక్షుడు కుక్కల మాధవ్, ఉపాధ్య క్షుడు గొల్ల మండలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సర్పంచ్, వార్డు సభ్యులకు ముమ్మరంగా నామి నేషన్ల మండలం లో సర్పంచ్ కి 46, వార్డు సభ్యులు గా304 నామినేషన్లు వేశారు. అన్ని గ్రామాల్లోను పోటా పోటీ గా అభ్యర్థులు పోటీ కి సమాయత్తం అవు తున్నారు.

తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పాలూరి వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు

-కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా పాలూరి వెంకటేశ్వరరావు -పట్టణమంతా భారీ ర్యాలీ



తాడేపల్లిగూడెం నవంబర్ 16 ప్రభాత వార్త తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి పాలూరి వెంకటేశ్వరరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా పట్టణమంతా జ్వల్వలపాలెం నుంచి ఛత్రపతి శివాజీ సెంటర్ వరకు అనంతరం ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టిశ్రీనివాస్ ఆశీస్సులతో ఛత్రపతి శివాజీ సెంటర్ నుంచి తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం వరకు పాదయాత్రగా నామినేషన్ ర్యాలీ కొనసాగింది.ఈ నామినేషన్ ర్యాలీలో కూటమి నాయకులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో మద్దతుదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తన నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన కూటమి నాయకులకు, కౌన్సిలర్ అభ్యర్థులకు, జనసైనికులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు ప్రతి ఒక్క మద్దతుదారునికి పాలూరి వెంకటేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం: ఓలేటి రామలక్ష్మి



పెంటపాడు నవంబర్ 16 (ప్రభాతవార్త) ఉమామహేశ్వరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని ఓలేటి రామలక్ష్మి అన్నారు సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పెంటపాడు మండలం ఉమామహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ఆమె తెలిపారు తమ గ్రామంలో పారిశుద్యం మెరుగుదల చేయడం, డ్రైను వ్యవస్థను అభివృద్ధి పరచడం, ప్రజలకు త్రాగునీరు అందించడం ముఖ్యంగా ఎస్సి పేట ఏరియాలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం, గ్రామంలో రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలు చేసి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని తెలిపారు తమకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నిరంతరం అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు ఈ సందర్భంగా రామలక్ష్మి భర్త చంటయ్య(ప్రభుదాసు) మాట్లాడుతూ తమ భార్య రామలక్ష్మి కి ప్రజలంతా ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు

భక్తులతో పోటెత్తిన శివాలయాలు



చాట్రాయి, నవంబర్ 16 ప్రభాతవార్త కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో చాట్రాయి మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. సోమవారం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలకు విచ్చేసి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనితో ఆలయం ప్రాంగణం మొత్తం శివనామ స్మరణతో మారు మ్రోగాయి. ఓం నమశ్శివాయ అంటూ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారిని వేడుకున్నారు. వందలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి ఆవుపాలతో స్వామివారికి అభిషేకాలు చేయించుకుని స్వామివారి కృప కటాక్షాలు కలగాలంటూ ప్రార్థించారు. మండల కేంద్రమైన చాటలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. జనార్ధన వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ జనార్ధనేశ్వర స్వామి ఆలయంలో దీక్షాపరులు, మహిళలు భక్తులు వందల సంఖ్యలో వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. అదేవిధంగా తుమ్మ గూడెం, పోలవరం, నరసింహారావు పాలెం తదితర గ్రామాలలో కూడా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

గ్రంథాలయ భవనాన్ని వేగంగా పూర్తి చేస్తాం





నరసాపురం నవంబర్ 17 ప్రభాతవార్త నర్సాపురం గ్రేడ్ 1 గ్రంధాలయం లో 59వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనాన్ని ప్రారంభించి వారోత్సవాల్లో పాల్గొన్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉండి నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లైబ్రరీఎన్ జోగ రత్నం స్వాగతించారు. స్టేషన్ రోడ్ లో నిర్మాణాల్లో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వేగంగా పూర్తి చేసి గ్రంధాలయం త్వరలో అందులోకి వెళ్లేలా కృషి చేస్తున్నామని చదువరులకు వీలుగా ఉంటుందని గ్రంథాల జిల్లా అధ్యక్షులు నాగరాజు అన్నారు విద్యార్థుల పుస్తక సేకరణ చదరంగం చిత్రలేఖనం వంటి పోటీల్లో చూపిస్తున్న ఉత్సాహాన్ని ఆయన అభినందించారు ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు రంగనీడి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సుధీర్ మోహన్ , ఆర్.సి.వి. రాజు డా. రాజేంద్ర ప్రసాద్ రు,డా కృష్ణమాచారి , షేక్ సిలార్ సాబ్ సలాది రామారావు భట్టిప్రోలు సత్యనారాయణ, బొండా ఉమాపతిరావు డా. ఆరేటి అమ్మాజీ , సిరిగినీడి రాజలక్ష్మ , బొమ్మిడి కృష్ణమూర్తి నకీబా , స్వర్ణ భరణి , మణికర్ణిక తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు రాజ్యలక్ష్మి షేక్ సిలార్లను సత్కరించారు

తొమ్మిదో వార్డు కౌన్సిలర్‌గా నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ నేత కలిదిండి వినోద్ వర్మ



భీమవరం, నవంబర్ 16 ప్రభాతవార్త భీమవరం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ దంపతులతో పాటు కుటుంబ సభ్యుల ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం 9వ వార్డులోని వివిధ వర్గాల పెద్దలు, ప్రముఖులను పార్టీలకతీతంగా మర్యాదపూర్వకంగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆ తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా కలిదిండి వినోద్ వర్మ మాట్లాడుతూ.. 9వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. వార్డు సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రాధాన్యతలని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.తనపై నమ్మకంతో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవికి వినోద్ వర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి తనకు మద్దతుగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామంలో ఏ సమస్య ఉన్న పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు

పెంటపాడు సర్పంచ్ బరిలో దాసరి కృష్ణవేణి.

-పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: సర్పంచ్ అభ్యర్థి.




పెంటపాడు నవంబర్ 16 (ప్రభాత వార్త) పెంటపాడు గ్రామ సర్పంచ్ పదవికి తాను బరిలో నిలుస్తున్నట్లు దాసరి కృష్ణవేణి ప్రకటించారు. పెంటపాడులోనే పుట్టి, పెరిగి, ఇక్కడే మెట్టినిల్లు కావడంతో ఈ గ్రామంపై తనకు ఎనలేని మమకారం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా దాసరి కృష్ణవేణి మాట్లాడుతూ, గతంలో కొందరు 'భర్త చాటు భార్యలు'గా పాలన సాగించడం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడిందని, తాను మాత్రం స్వతంత్రంగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రధాన సమస్యలుగా ఉన్న ఇళ్ల స్థలాల కొరత, డంపింగ్ యార్డ్ ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే, స్థానిక మహిళలు, యువత కోసం నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) కేంద్రాలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజాసేవే నా ఊపిరి:ప్రజాసేవ తనకు ఒక వ్యసనం లాంటిదని, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా గత 30 ఏళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ సేవలందిస్తున్నానని కృష్ణవేణి తెలిపారు. గతంలో 2000వ సంవత్సరంలో జడ్పీటీసీగా పనిచేసిన అనుభవంతో పాటు, పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా పనిచేశానని గుర్తు చేశారు. గతంలో ఎంతోమందికి రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, లోన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించానని, ఆ నమ్మకంతోనే గ్రామ ప్రజలంతా తనను ఒక అక్కగా, చెల్లిగా, కన్నబిడ్డలా ఆదరిస్తూ సర్పంచ్‌గా పోటీ చేయాలని కోరారని పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా సేవ చేస్తా:సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగవని, పంచాయతీ ప్రెసిడెంట్ అంటే గ్రామ ప్రజలందరినీ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఆమె అన్నారు. అందుకే పార్టీలకు అతీతంగా అందరి సూచనలు, అభిప్రాయాలతో కూటమి అభ్యర్థిగా ముందుకు వెళ్తున్నానని తెలిపారు. తనను గెలిపించి, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పెంటపాడు ప్రజలకు దాసరి కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు.

నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన మంచిగంటి భవానీ ప్రసాద్.



నరసాపురం ప్రభాతవార్త నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన మంచిగంటి భవానీ ప్రసాద్. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరావు నాని, గోపి, కేదాసు బాబులు తదితరులు పాల్గొన్నారు

శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు





కాళ్ళ నవంబర్ 16 (ప్రభాతవార్త) కార్తీక సోమవారం మొదటి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. తెల్లవారుజామున మూడు గంటల నుండి దేవాలయాల్లో మహిళలు, అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు, శివ మాల ధరించిన శివ స్వాములు, భక్తులు శివునికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. మండల కేంద్రమైన కాళ్ల గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో శివునికి పంచామృతాలతో, వివిధ రకాల పండ్ల రసాలతో, భస్మం, గంధం, కుంకుమలతో స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తుమ్మపూడి వెంకట సత్య సాయి శేఖర్ శర్మకు సహాయకులుగా కిరణ్ శర్మ, శ్రీమన్నారాయణ శర్మ, మోహిత్ శర్మ, వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, భక్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పన్నాసి వెంకటేశ్వరరావు(అబ్బులు), ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొట్టిపోతుల రామారావు-నాగేశ్వరమ్మల కుమారులు సత్యనారాయణ-కృష్ణకుమారి వీరి కుమారులు మధుసూదన్ రావు-అనురాధ, ఉమా మహేష్ - నాగ కళ్యాణి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అఖండ అన్న సమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పారిజాతగిరి లో శ్రవణ నక్షత్రకళ్యాణోత్సవం

-స్వామి ఆశీస్సులు కై విచ్చేసిన శశి విద్యా సంస్థల యాజమాన్యం



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త పరమ పవిత్రమైన కార్తీక మాసంలో కార్తీక సోమవారం శ్రీ స్వామివారి జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి శ్రీనివాస శ్రీ కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఋషికేశ్ ఆచార్యులు కుమారాచార్యులు రాఘవాచార్యుల జరిపించినట్లు తెలిపారు ఈ కళ్యాణోత్సవంలో 15 జంటలు భక్తులు కూర్చున్నారు,శ్రీస్వామివారి దర్శనం ప్రత్యేక అష్టోత్తరపూజలు పాల్గొన్నారు. కాగా ప్రముఖ విద్యా సంస్థలు శశి విద్యా సంస్థలు వారు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు నూతన శశి విద్యాసంస్థల శంకుస్థాపనస్థానిక కాకర్ల